https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

గురువారం / ఫిబ్రవరి 23 / 2023

https://vijayamdaily.com





## కేంద్ర ప్రభుత్వ విధానలపై ‘ప్రజాగర్జన’

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై ‘ప్రజాగర్జన’
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త జాతాలు
- మార్చి 17న హన్మకొండలో ప్రారంభం
- మూడు బృందాలుగా కొనసాగనున్న యాత్రలు
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, జాన్ వెస్లీల సారథ్యం
- ఖమ్మంలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల పార్టీ సమావేశంలో వివరాలు వెల్లడించిన తమ్మినేని వీరభద్రం

2లో..

(ఖమ్మం-విజయంన్యూస్):

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ (ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు మార్చి 17వ తేదీ నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఓపికగా విని..సమస్యలకు పరిష్కారం..

### అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు..

2లో..

**మణుగూరు ఫిబ్రవరి 22 (విజయం న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు. దాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని పినపాక నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల



## నేనున్నాను.. సమస్య పరిష్కరిస్తా

### - ఎమ్మెల్యే భరోసా..

**ఏన్కూరు ఫిబ్రవరి 22 (విజయం న్యూస్)**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైరా నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ నేపథ్యంలో పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రాయమాదారం గ్రామ సమీపంలో సాగర్ కాలువపై వంతెన నిర్మించాలని, తద్వారా రైతుల బాధలు తొలగుతాయని తమ పొలాలకు దూరాభారం తగ్గుతుందని ఓ రైతు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే రాములు నాయక్ నేనున్నాను.. సమస్యను పరిష్కరిస్తానని, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లానని పరిష్కారం అవుతుందని భరోసా ఇచ్చారు.



- ఆత్మీయ సమ్మేళనాలతో దూసుకొనిపోతున్న పొంగులేటి
- పొంగులేటి పక్షం వైపుకు వైపుకు పోకుండా కట్టడి సమావేశాలు
- పలు చోట్ల పొంగులేటికే ఆదరణ

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి ఫీవర్

2లో..

అశ్వరావుపేట (విజయం న్యూస్)

ఉభయ ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫీవర్ వెంటాడుతోంది. ఓ వైపు ఆత్మీయ సమ్మేళనాలతో పొంగులేటి దూసుకొని పోతుండగా మరో వైపు ఆయన వెంట వెళ్లే వారిని కట్టడి చేసేందుకే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మంత్రి అధ్వర్యంలో ప్రజా ప్రతినిధులంతా హెూరాహెూరిగా క్రుషి చేస్తున్నారు.ప్రతీ రాత్రి ఆరోజు పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాల విషయాలతో చర్చిస్తున్నారు. ఈ మీటింగులన్నీ రహస్యంగానే నిర్వహిస్తున్నారు. ఇలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బి.అర్.ఎస్ ప్రతినిధులందరికి పొంగులేటి ఫీవర్ పట్టుకొంది.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై 'ప్రజాగర్జన'

**మొదటి పేజీ తరువాయి..**

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన పార్టీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల ముఖ్య నేతల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, నాగర్ కర్నూల్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. మూడు బృందాలుగా నిర్వహించే యాత్రలు మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాదులోని తుర్కయంజాల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. బిజెపి పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలపై విపరీతంగా పన్నుల భారం వేస్తూ.. కార్పొరేట్లకు తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఏటేటా దిగజారుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ స్పష్టం చేసిందని తెలిపారు. తొమ్మిది శాతంగా ఉన్న ఆర్థిక పురోభివృద్ధి క్రమేణా 7. 4శాతం నుంచి ప్రస్తుతం 6. 8 శాతానికి దిగజారిందని, 2023- 24 నాటికి ఇది 6. 1శాతం చేరుకునే అవకాశం ఉందని ఐఎంఎఫ్ తెలిపిందన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందన్నారు. డిసెంబర్ నాటికి 8.96శాతం గా ఉన్న పట్టణ నిరుద్యోగిత జనవరి నాటికి 10.09 శాతానికి చేరిందన్నారు. గ్రామీణ నిరుద్యోగిత 7.4శాతం నుంచి 7. 5 శాతానికి చేరిందని చెప్పారు. గ్రామీణ నిరుద్యోగితను పరిష్కరించే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కు ఏటా రెండు లక్షల కోట్ల కేటాయింపులు పెంచాల్సి ఉండగా... తగ్గిస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ల ఆస్తులు విచ్చలవిడిగా పెరుగుతుండగా ప్రజల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారుతున్నాయని పేర్కొన్నారు. హెడేన్ బర్గ్ పరిశోధన ప్రకారం అదాని గ్రూపు ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఈ గ్రూపుకు అప్పగిస్తుండడం వల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. మొన్నటి బడ్జెట్లో వ్యవసాయం, ఉపాధి హామీ, విద్యారంగం కేటాయింపులు గణనీయంగా తగ్గాయన్నారు. ఎరువుల సబ్సిడీపై కోత విధించారని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, గవర్నర్లు బిజెపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని అన్నారు. చివరకు న్యాయవ్యవస్థలో సైతం బిజెపి జోక్యం చేసుకోవడంపై మండిపడ్డారు. ప్రజా గర్జన యాత్రలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలన్నింటినీ ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అన్ని జిల్లాల్లో యాత్రలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. యాత్రల్లో భాగంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, సభలు ఉంటాయని తెలిపారు. ముఖ్యమైన ప్రాంతాల్లో జాతీయ నాయకులు సైతం ఈ సభల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ ఉమ్మడి నాలుగు జిల్లాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, సాదుల శ్రీనివాస్, చక్రపాణి, బండి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి ఫీవర్

**రాత్రి మీటింగ్లు చర్చలు**

ఇటీవల ఓ రాత్రి ఖమ్మంలో ని బీఆర్ఎస్ఆఫీస్లో మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో డిన్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. దీనికి పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఎమ్.ఎల్ ఎ రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యుడు పార్థ సారథి రెడ్డి తప్ప. ఎంపీలు నామ నాగేశ్వర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, ఇతర బీఆర్ఎ ఎ స్ ఎమ్మెల్యేలు, ఖమ్మం జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పార్టీని, సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ పొంగులేటి విమర్శలు చేస్తుండడం,పొంగులేటి పై హైకమాండ్ ఏమి చర్యలు తీసుకోకపోవడంతో బి.ఆర్.ఎస్.కు తీవ్ర నష్టం జరుగుతోందని ప్రజాప్రతినిధు లందరు ఏకగ్రీవంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. పొంగులేటి పార్టీ వీడితే ఆయన వెంట వెళ్లే లీడర్లు ఎవరెవరో ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. . వారిని కట్టడి చేసి ఆపాలంటే వారికి ఏమి ఇవ్వాలి.. లేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలా అనే విషయం పై తీవ్రంగా చర్చించినట్టు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా సమా వేశాలు ఏర్పాటు చేసి,ఆయా లీడర్లను సామధాన బేదోపాయాలతో కట్టడి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పొంగులేటి వెంట వెళ్లే లీడర్లను కట్టడి చేసేందుకు ఖమ్మం బహిరంగ సభకు ముందు మంత్రి హరీష్ రావు నిర్వహించిన క్లోజ్డ్ డోర్ మీటింగ్ ఫలితాన్ని ఇవ్వలేదని తర్వాత ఆయన వెంట ఉన్న లీడర్లను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నా అవేమి సక్సెస్ కావటం లేదని ప్రజా ప్రతినిధులంతా చెప్పినట్లు సమాచారం.

**పొంగులేటిని ఏకాకి చేయడమే...బి.ఆర్.ఎస్ గెలుపు**

వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మెజార్టీ స్థానాలు సాధించా లంటే పొంగులేటిని ఏకాకిని చేయడం తప్ప మరో మార్గం లేదని తెలియచేసినట్లు సమాచారం. సర్వే, ఇంటెలిజెన్స్ నివేదికలు కూడా ఈ అంశాన్నే సూచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశాన్ని పార్టీ చీఫ్ కేసీఆర్ సీరియస్గా తీసుకోవాలని వారంతా కోరినట్లు సమాచారం.ఇది ఇలా ఉండగా మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఖమ్మం జిల్లాలో పొంగులేటి కదలికలపై ఎప్పు టికప్పుడు ఫోకస్ చేస్తు. ఈక్రమంలోనే వరుస మీటింగ్లు పెడుతు మిగిలిన క్యాడర్ ను అలెర్ట్ చేస్తున్నట్లుగా సమాచారం.

**పొంగులేటి గ్రౌండ్ వర్క్**

పొంగులేటి శ్రీనివాస రెడ్డి పార్టీ మారడం దాదాపు ఖాయం. అయితే ఆయన ఏ పార్టీలో చేరతారనేది మాత్రం ఇప్పటకి సస్పెన్స్గానే ఉంది. కమలం గూటికి పోతున్నారన్న వాదన బలంగా ఉన్నా.. కాంగ్రెస్, వైఎస్ఆర్టీపీలో ఏదైనా చేరొచ్చని కొందరు అంటున్నా.. లేదులేదు.. పొంగులేటి తన అనుచరులతో ఇండిపెండెంట్గా పోటీచేసి అప్పటి పరిస్థితులను బట్టి ఏ పార్టీలోనైనా చేరొచ్చని మరికొందరు అంటున్నారు.పొంగులేటి మాత్రం పార్టీ మారకముందే ఆత్మీయ సమ్మేళనాలతో గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకుంటుపోతున్నారు.. నియోజకవర్గాల వారీగా తన అభిమానులు, అనుచరులతో ఆత్మయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి విషయాన్ని చెప్పేస్తు. తన తరఫున నిలబెట్టే అభ్యర్థులను సైతం సభా వేదికపై ప్రకటించడం,అ అభ్యర్థులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వారు కావటం ప్రజలలో చరిష్మా కలిగిన ప్రతినిధులు కావటం గమనార్హం.ఇక్కడే పొంగులేటి అద్భుతమైన ఎత్తు వేసి ప్రస్తుత బి.ఆర్.ఎస్ అభ్యర్ధులకు చెక్ పెట్టారు.ప్రస్తుత ఎమ్.ఎల్.ఎలు ఎక్కువ శాతం మంది పై కార్యకర్తలతో పాటు అనకూల వర్గాలు కూడ కన్నేర్రగా ఉన్నారు.ఇది పొంగులేటి వర్గానికి అనకూలంగా మారనున్నది.

**పొంగులేటి ఫీవర్ రాష్ట్రమంతా**

ప్రస్తుతం ఈ వార్త రాష్ట్రం అంతా వైరల్ అవుతుంది.నిజమైన తెలంగాణా వాదులు,కెసిఆర్ చేతిలో మోసపోయిన ప్రముఖ తెలంగాణ నాయకులంతా కలిసి ఓ కొత్త పార్టీని పెట్టి ఎక్కడి కక్కడ కెసిఆర్కి చెక్ పెట్టాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. ఇదే కనుక జరిగితే బి.ఆర్.ఎస్కి బొందపెట్టినట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరికొద్ది రోజులలో ఏం జరుగుతుందో వేచి చూద్దాం

# ఓపికగా విని..సమస్యలకు పరిష్కారం..

**మొదటి పేజీ తరువాయి..**

నుంచి కలిసేందుకు వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్యులకు చేరువగా నేరుగా వారి సమస్యలను వింటూ వాటికి సత్వర పరిష్కారాలు అందజేస్తూ, పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు, క్రమం తప్పకుండా సామాన్య ప్రజలను కలుస్తూ వారి సమస్యలను ఓపిక వింటూ, వాటిని పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు.



# నారాయణ కుంటకు నీళ్లు..

## సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జనం

**(కూసుమంచి-విజయం న్యూస్)**

తురకగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నారాయణ కుంటకు చాలా రోజుల తరువాత నీళ్లు పారాయి.. ఎస్ఆర్ఎస్ పీ కాలువకు అతి దగ్గరలోనే ఉన్న నారాయణకుంటకు ఏళ్లు గడుస్తున్న నీళ్లు అందలేదు. దీంతో కుంట పరిధిలో రైతులకు సాగునీరు లేకపోవడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై ఇటీవలే తురకగూడెం గ్రామ నాయకులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చెరువేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఇరిగేషన్ డీఈ ఆదేశించి నరసింహుల గూడెం లిఫ్ట్ నుంచి నీళ్లు పారేలా చేయాలి అని ఆదేశించారు.. దీంతో రంగంలోకి దిగిన డీఈ వెంటనే లిఫ్ట్ నుంచి నారాయణకుంటకు మోరీలను ఏర్పాటు చేసి నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు కుంటను నింపేశారు. ఈ సందర్భంగా నారాయణ కుంట పరిహారక రైతులు, తురకగుడెం గ్రామ ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొణిజర్లలో విషాదం

## 16నెలల బాలుడిపై కుక్కదాడి

## గాయపడిన బాలుడు..చికిత్స నిమిత్తం ఖమ్మం తరలింపు

**(ఖమ్మం/కొణిజర్ల-విజయం న్యూస్)**



ఒక పక్క హైదరాబాద్ మెయిన్ సిటీలో కుక్కల దాడితో ఓ బాలుడు చనిపోయిన సంఘటన మర్చిపోక ముందే.. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలంలో మరో సంఘటన సంచలనంగా మారింది. కొణిజర్ల మండలం పెద్దగోపతిలో 16 నెలల బాలుడిపై కుక్క దాడి చేసింది. ఇంటి ఎదుట ఉన్న బాలుడ్ని ఓకుక్క బాలుడిపై దాడి చేసింది. దీంతో కుక్క కాటుతో తీవ్రంగా గాయపడ్డ సిద్దార్థ్, చికిత్స కోసం బాలుడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కాగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారిపై కుక్క దాడి చేయడం అమానుషమని పలువురు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ లో జరిగిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్ కాగా ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మరో సంఘటన జరగడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పోలీసులు, సంబంధిత అధికారులు కుక్కలపై చర్యలు తీసుకునే ఆలోచనలో పడిపోయారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళా దుర్గా ప్రసాద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జాతీయ కాంగ్రెస్‌లో ఉంటూ దేశ స్వాతంత్ర్యం కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళా దుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన 65వ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.....మహాత్మా గాంధీకి సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతునిస్తూ, మౌలానా ఆజాద్ జనవరి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. సెప్టెంబరు 1923లో కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారని, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన అతి పిన్న వయస్కుడిగా చెప్పబడ్డారని కొనియాడారు.



మౌలానా ఆజాద్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమైన జాతీయ నాయకుడిగా ఎదిగారని అతను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యునిగా, ప్రధాన కార్యదర్శి మరియు అధ్యక్ష కార్యాలయాలలో అనేక సందర్భాలలో పనిచేశాడని గుర్తు చేశారు. 1928లో మోతీలాల్ నెహ్రూ రూపొందించిన నెహ్రూ నివేదికను మౌలానా ఆజాద్ ఆమోదించారని, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మోతీలాల్ నెహ్రూ నివేదికను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది ముస్లిం వ్యక్తులు తీవ్రంగా విమర్శించారు. ముహమ్మద్ అలీ జిన్నాకు వ్యతిరేకంగా, ఆజాద్ కూడా మతం ఆధారంగా ప్రత్యేక ఓటర్లను ముగించాలని వాదించారని అన్నారు. లౌకికవాదానికి కట్టుబడి ఒకే దేశం కోసం పిలుపునిచ్చారన్నారు. 1930లో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో భాగంగా ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు మౌలానా ఆజాద్‌ను అరెస్టు చేసి ఏడాదిన్నర పాటు మీరట్ జైలులో ఉంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మలీదు వెంకటేశ్వర్లు, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్, భోజడ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నగర కాంగ్రెస్ నాయకులు రజీ, బాలాజి, నాగేశ్వరరావు, రవి, గడ్డం వెంకటయ్య, రజి, నాగేశ్వరరావు, మహమూద్, రియాజ్, సురేష్, ఇబ్రహీం, జహీర్, నూకారపు వెంకటేశ్వర్లు, కొట్టే ప్రసాద్, క్రిష్ణయ్య, వెంకటనారాయణ, తలారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధి వినాయక, దత్తాత్రేయ విగ్రహాలకు జలాధివాసం

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో విజయనగర్ కాలనీ శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో 21నుంచి24 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 5:30 నిమిషాలకు స్థలశుద్ధి, మంగళ తోరణం, యాగశాల శుద్ధి, యాజమానుల దీక్ష ప్రధానం, శాల ప్రవేశం, శాల సంస్కారం, 11 గంటలకు జలాధివాసం జరపడమైనది. ఈ కార్యక్రమంలో భక్తులు వందలాదిమంది పాల్గొన్నారు. తర్వాత బాబా దర్శనం, ప్రసాద స్వీకరణ జరిగినది. సాయంత్రం 6 గంటలకు మండ సంస్కారం, అగ్ని మదనం, అగ్ని ప్రతిష్ట ధాన్యది వాసము, అధా వాసంగ వాహనము బలి హారనాదులు, రాజన్న మంత్ర పుష్ప సమర్పణతో ఈ రోజు కార్యక్రమం దే దీప్య మానముగా పూర్తయినది .ఈ కార్యక్రమంలో మందిరం చైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య సిద్ధాంతి, వైస్ చైర్మన్ బుద్ధ రామకృష్ణ , సెక్రటరీ పెంట్యాల వెంకట నరసయ్య, జాయింట్ సెక్రెటరీ చంద్ర వీరభద్రరావు, సభ్యులు మండెపూడి కృష్ణయ్య, దొడ్డ నరసింహారావు, భూక్యా బిక్షపతి, ఇంగువ మురళీకృష్ణ శర్మ భక్తులు పాల్గొన్నారు.

# నేడు పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే సండ్రతో కలసి నామ పర్యటన

### - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - రైతు వేదికలు ప్రారంభం



ఖమ్మం, ఫిబ్రవరి 22(విజయం న్యూస్) :

బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ నెల 23వ తేదీన గురువారం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నామ మండలంలోని తెలగవరం, పాత కారాయిగూడెం, సూరయ్య బంజర తండా, అడవిమల్లేలా, సూరయ్య బంజర్, కో%శీ%డ్రుపాడు, కొత్త కారాయిగూడెం, కుప్పెనకుంట్ల, పాత కుప్పెనకుంట్ల, బయ్యన్నగూడెం తదితర గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు రైతు వేదికలను ప్రారంభిస్తారు.పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## ఏన్కూర్‌లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

### -లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కుల పంపిణీ

### -పలు కుటుంబాల పరామర్శ

ఏన్కూరు, ఫిబ్రవరి 22 (విజయం న్యూస్)

ఏన్కూరు మండలంలో బుధవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృతంగా పర్యటించారు. బిఆర్ పురం, రాయ మాదారం గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాములు నాయక్ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. బి ఆర్ పురం, తిమ్మారావుపేట, ఎర్రబోడు తండా, రాయమాదారం గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ మేడా ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, తాసిల్దార్ ఖాసీం, ఎండిఓ అశోక్, సర్పంచులు వీరభద్రం నాయక్, బానోత్



కృష్ణప్రియ, ఆర్ఎం సుహాసిని, ముక్తి లక్ష్మి నారాయణ, భూక్య జగ్గయ్య, నాయకులు పూర్ణ కంటి మైసారావు, భూక్య బాలాజీ, వి శ్రీను, చందులాల్, సీతారాములు, ఇసనపల్లి నాగేశ్వరరావు, కొనకంచి వెంకటేశ్వర్లు, సక్రు, సత్యనారాయణ, ఈశ్వర్, బాజీ, వినోద్ నాగేశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఓపికగా విని... సమస్యలకు పరిష్కారం..

### అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు..

మణుగూరు ఫిబ్రవరి 22 (విజయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ని పినపాక నియోజ కవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి కలిసేందుకు వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు, సామాన్యులకు చేరువగా నేరుగా వారి సమస్యలను వింటూ వాటికి సత్వర పరిష్కారాలు అందజేస్తూ, పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు, క్రమం తప్పకుండా సామాన్య ప్రజలను కలుస్తూ వారి సమస్యలను ఓపిక వింటూ, వాటిని పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు...




## మంత్రి పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

(ఖమ్మం-విజయం న్యూస్)

స్వతంత్ర సమరయోధులు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రివర్యులు, భారతరత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి వర్ధంతి సందర్భంగా వీడీయోస్ కాలనీ లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘన నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మంత్రి పీఏ రవికిరణ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్,కార్పొరేటర్లు మక్బూల్, జ్యోతి రెడ్డి, సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ ఆశ్రిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న రేగా..

మణుగూరు ఫిబ్రవరి 22 (విజయం న్యూస్)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు %ఠ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా తొలిత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, శాలువాతో వారిని సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు, గౌరవ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని నియోజవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన అన్నారు...



## కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

**– ఖమ్మం నగరంలోని బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన కంటివెలుగును ప్రారంభించిన కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 22(విజయంన్యూస్):**

ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పంపింగ్ వెల్ రోడ్, కాళోజీ నారాయణ రావు పార్కులోని బస్తీ దవాఖానలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకోల్లు నీరజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 55 బృందాలతో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంగళవారం నాటికి 1,74,631 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆయన అన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి 42,428 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందజేసినట్లు, ఇప్పటివరకు 1,806 ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు వారి వారి ఇండ్ల వద్ద అందజేసినట్లు, ఇంకనూ 23, 797 మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు పంపిణీ చేయాల్సివున్నదని ఆయన తెలిపారు. జిల్లాలో 109 గ్రామ పంచాయతీలు, 28 వార్డుల్లో కార్యక్రమం పూర్తి చేసినట్లు, 43 గ్రామ పంచాయతీల్లో, 13 వార్డుల్లో కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆయన అన్నారు. కంటి పరీక్షలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసినట్లు, పారిశుద్ధ్య ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాల పంపిణీ

**అశ్వాపురం, ఫిబ్రవరి 22, (విజయం న్యూస్)**

మండలంలోనిచింతిర్యాల కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు హేమలత చిరుధాన్యాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారతి, దుర్గ, రజిత, స్వరాజ్యం, కావేరి, అనసూర్య, అంగనవాడి కార్యకర్త అరుణ కుమారి, ఆయా కాంతమ్మ తల్లులు, గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ పరిపూర్ణ కమ్యూనిస్టు..

**– ప్రాణత్యాగమే కాదు... నిర్బంధంలో సైతం ప్రజల కోసం పనిచేయడం పెద్దసవాల్**

**– సమసమాజంగా మార్చడమే విప్లవం లక్ష్యం**

**– ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన రెడ్ బుక్స్‌డే కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)**

భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడే కాకుండా పరిణితి చెందిన కమ్యూనిస్టు అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు చెప్పారు.చనిపోవడమే త్యాగం కాదన్నారు. పాలకుల నిర్బంధం ఉన్నా ప్రజల కోసం పనిచేయడమే విప్లవకారులకు పెద్ద సవాల్ అనీ, అదే గొప్ప త్యాగమనీ ఆయన వ్యాఖ్యానించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలనీ, ఆ సిద్ధాంతానికి చివరిదాకా కట్టుబడి ఉండాలనీ చెప్పారు. రెడ్ బుక్స్ డే సందర్భంగా ఖమ్మంలోని సుందరయ్య భవనంలో కేంద్రంలో 'భారత విప్లవ కెరటం భగత్‌సింగ్' పుస్తక సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం మార్క్స్–ఎంగెల్స్ రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో గ్రంథాన్ని గతేడాది పఠించామన్నారు. ఈ ఏడాది భగత్‌సింగ్ పుస్తకాన్ని చదువుతున్నామని చెప్పారు. హింసద్వారానైనా బ్రిటీష్ వారిని పారదోలాలంటూ భగత్‌సింగ్ భావించారని వివరించారు. పార్లమెంటు మీద బాంబు వేసిన ఘటనలో 1931, మార్చి 23న అతిచిన్న వయస్సులో ఉరికంబం ఎక్కిన గొప్ప దేశభక్తుడు ఆయన అని చెప్పారు. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. భారతదేశంలో మార్క్సిజం పట్ల పూర్తిస్థాయి



అవగాహన లేని కాలంలో పరిపూర్ణ కమ్యూనిస్టుగా భగత్‌సింగ్ పరిణతి చెందారని అన్నారు. అయితే ప్రగతిశీల భావాలున్న బుద్ధుడు, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి వారిని కమ్యూనిస్టులు సొంతం చేసుకోలేదని వివరించారు. మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పోరాడిన అంబేద్కర్‌ను బీజేపీ సొంతం చేసుకుంటున్నదని చెప్పారు. అభ్యుదయ భావాలను ఒడిసి పట్టుకోవాలనీ, అలాంటి వారిని కమ్యూనిస్టు పార్టీ సొంతం చేసుకోవాలని కోరారు. దోపిడీని, అన్యాయాన్ని ఎదిరించడం, సమాజాన్ని మార్చడమే విప్లవమని వివరించారు. సమసమాజంగా మార్చడం విప్లవ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి భారవి, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, భండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**– అంబారిపేట ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 22(విజయంన్యూస్):**

అభివృద్ధి పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మధిర పట్టణంలో పర్యటించి, వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అంబారిపేట ట్యాంక్ బండ్ పనులను తనిఖీ చేశారు. రూ. 570 లక్షలతో చేపట్టిన పనుల్లో వేగం పెంచాలన్నారు. వాకింగ్ ట్రాక్ పనులు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. పిల్లల ఆట పరికరాలు, ప్లాంటేషన్, విద్యుత్ లైట్ల ఏర్పాటు పూర్తి అయినట్లు తెలిపారు. పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రవేశం వద్ద వున్న టాయిలెట్ బ్లాక్ కు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అనంతరం రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న పార్కును పరిశీలించారు. పార్కుల నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. రూ. 450 లక్షలతో చేపట్టిన పనులు చివరి దశలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు వేగం చేయాలన్నారు. ఎస్బిఐ వద్ద వీధి వ్యాపారులకు షాపులకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. 60 మందికి షాపులకు స్థలం కేటాయించగా, 29 మంది షాపులు ఏర్పాటుచేసినట్లు, మిగతా వారి విషయంలో చర్యలకై అధికారులను ఆదేశించారు. రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించారు. స్టోర్ రూమ్, బాలికల, బాలుర టాయిలెట్ బ్లాకులు, ఆఫీస్ గది నిర్మాణం జరుగుతున్నట్లు ఆయన అన్నారు. లోపల కోర్టుల నిర్మాణ పనులు వేగం చేయాలన్నారు. 400 మీటర్ల ట్రాక్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పనులు సమాంతరంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులు పూర్తయినట్లు, ప్లాస్టింగ్ పనులు చేపట్టాలన్నారు. సమావేశ గది నిర్మాణానికి ప్రణాళిక చేయాలన్నారు. పనులు జూన్ మాసాంతానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పర్యటన సందర్భంగా మధిర మునిసిపల్ చైర్ పర్సన్ ఎం. లత, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డిఎస్డీఓ పరంధామ రెడ్డి, మధిర మునిసిపల్ కమీషనర్ రమాదేవి, ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ రాకేష్, ఇర్రిగేషన్ డిఇ నాగ బ్రహ్మయ్య, అధికారులు తదితరులు వున్నారు.